బాలరాజు బంగారు సామి.. తద్దినక హ దినక

బాలరాజు బంగారు సామి.. ఏ తల్లి కన్నదో రాజా నిన్ను బాలరాజు బంగారు సామి.. ॥2॥

ఆత్మీయమైన మీ అభిమానమునకు.. ఆనందమున మేను పరవశించినదీ..

మీ అండయే నాకు కొండంత బలమూ.. మరచిపోలేను మీ అనురాగము

నీవు నడిచే బాట మల్లె పూతోట..నీ మాటయే మాకు ముత్యాల మూట ॥2॥

ప్రజాసేవకే పుట్టావయ్యా పదిమందికి బిక్ష పెట్టావయ్యా.. ॥ బాలరాజు ॥

కరిగితే పసిడికీ... కాంతీ వస్తుందీ.. త్యాగమే మనిషికి విలువ తెస్తుందీ..

నే కన్న కలలన్నీ నిజమాయే నేడు ఫలితమ్ము రాకుండా ఎవరాపలేరు..

మంచికి నీవు మారుపేరయ్య మనుషుల్లోన దేవుడవయ్యా.. ॥2॥

ఊరికొక్కడు నీబోటి వాడుంటే.. దేశమెన్నడో సౌభాగ్యమయ్యేది ॥ బాలరాజు ॥

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy